నవతెలంగాణ
మహబూబ్‌నగర్
గురువారం జనవరి 4, 2024 www.navatelangana.com

ఆర్థికసాయం



రాజాపూర్ : మండలంలోని రంగారెడ్డిగూడ గ్రామనికి చెందిన బోయ ఆంజనేయులు కుమార్తె బోయ పూజిత వివాహానికి రూ. 10,000/- రూపాయలు బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయన్ని అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీను, యాదగిరి, వెంకటేష్, రవి, ప్రశాంత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం : ఎమ్మెల్యే



మహమ్మదాబాద్ : ఆరు గ్యారంటీలను పక్కగా అమలు చేస్తామని పరిగి ఎమ్మెల్యే టీ. రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నంచర్ల గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మహమ్మదాబాద్ మండలకేంద్రంలోని తహసీ ల్దార్ కార్యాలయంలో లబ్ధి దారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ. కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రభుత్వం కొనసాగించడంతోపాటు మరింత ప్రోత్సాహం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీ ల్దార్ యేసయ్య,స్పెషల్ ఆఫీసర్ శత్రు నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే ఎం నారాయణ,డీసీసీ ఉపాధ్యక్షులు కమతం విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ కమతం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈ రాములు, సర్పంచ్ పార్వతమ్మ, డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్, ఆర్ ఐ యాదయ్య,రామ్ లాల్ , విష్ణువర్ధన్ రెడ్డి,లక్ష్మి కాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న 'ప్రజాపాలన'

బల్మూరు : మండలంలోని ఆయా గ్రామాలలో ప్రజాపాలన గ్రామసభలు కొనసాగుతున్నాయి. బుధవారం మండలంలోని లక్ష్మీ పల్లి,తోడేళ్ల గడ్డ, మహాదేవపూర్ గ్రామంలో ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించారు. గ్రామ సభలలో ప్రజలందరూ తమ సమస్యలపై దరఖాస్తులు ఇచ్చి సభను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సలీముద్దీన్ , ఎంపీడీవో దేవన్న, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వెంకటరెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్, ప్రధాన కార్యదర్శి సంపంగి రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్(మైలారం సర్పంచి), మండల ఉపాధ్యక్షుడు మశన్న, మహాదేవపూర్ సర్పంచ్ మయూరి రాంప్రసాద్ గౌడ్,లక్ష్మీ పల్లి సర్పంచి నిరంజనమ్మ, తోడేళ్లగడ్డ సర్పంచ్ రమేష్, అధికారులు ఎలక్ట్రికల్ ఏఈ సుధాకర్, వివిధ గ్రామాల పంచాయతీ సెక్రెటరీలు మండల నాయకులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేయాలి : తహసీల్దార్



హన్వాడ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేయాలని తహసీల్దార్ కిష్టయ్య నాయక్ డిప్యూటీ తాసిల్దార్ ఖలీద్ పేర్కొన్నారు బుధవారం ఇబ్రహీంబాద్ ఫుల్ పోన్పల్లి కిష్టం పల్లి గేట్ తాండ గ్రామాలలో ప్రజా పాలన దరఖాస్తుల స్థానిక సర్పంచ్ వసంత శ్రీనివాస్ అధ్యక్షతన ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రజాపాలన దరఖాస్తును నింపే విధానాన్ని వివరించారు ఉదయం 8 గంటల నుండి ప్రజలు పెద్ద ఎత్తున ప్రజా పాలన దరఖాస్తు ఇవ్వడానికి వచ్చారు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ప్రత్యేక అధికారి రవీంద్రనాథ్ సందర్శించి పలు సూచనలు చేశారు ప్రతి ఒక్కరూ దరఖాస్తులను పూర్తి చేసి ఇవ్వాలని అన్నారు మిగిలిపోయిన వారు పంచాయతీ కార్యదర్శి దరఖాస్తు నింపి రసీదు పొందాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ప్రవీణ్ కుమార్ సాదిక్ సీనియర్ అసిస్టెంట్ రామేశ్వరరావు ఏ ఈ ఓ రమేష్ ఇరిగేషన్ ఏఈ మరియు రాధిక సి ఆర్ పి కిషన్ ఏఎన్ఎం విజయలక్ష్మి సూపర్వైజర్లు శ్రీనివాసులు రవి ఆశ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు

యువత సమాజసేవలో.. భాగస్వాములు కావాలి

- కాంగ్రెస్ నాయకుడు మక్సూద్ హుస్సేన్
- దివ్యాంగుల పాఠశాలలో సేవా కార్యక్రమాలు

మహబూబ్‌నగర్ :యువత తమవంతుగా సమాజసేవలో భాగస్వాములు కావాలని కాంగ్రెస్ నాయకుడు మక్సూద్ హుస్సేన్ అన్నారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మక్సూద్ హుస్సేన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక టీచర్స్ కాలనీలో గల బ్రహ్మ మాన సిక దివ్యాంగుల పాఠశాలలో సేవా కార్యక్రమాలు చేపట్టారు. ముందుగా చిన్నారులతో కలిసి హుస్సేన్ తదితరులు కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులతోపాటు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మక్సూద్ హుస్సేన్ మాట్లాడుతూ నీతి, నిజాయితికి మారుపేరు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే అని అన్నారు. యెన్నం శ్రీనివాస్ రెడ్డి హయాంలో మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఆయన భవిష్యత్‌లో మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘు, ముజీబ్, మతీన్ ఉర్ రహమాన్, జాఫర్, సమీ తదితరులు పాల్గొన్నారు.

పండ్లు, బ్రెడ్ల పంపిణీ



మహబూబ్ నగర్ : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలోని లెప్రసీ కాలనీలో కాంగ్రెస్ నాయకులు సేవా కార్యక్రమాలు చేపట్టారు. పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అదే విధంగా హీరా మాడల్ స్కూల్లో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అభివృద్ధే ధ్యేయంగా ముందుకుసాగుతున్నట్లు తెలిపారు. యెన్నం హయాంలో మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు పోతుందన్నారుఈ కార్యక్రమంలో నాయకులు సిరాజ్ ఖాద్రీ, అనిల్, భరత్, జమీర్ అహ్మద్, ఆమేర్ సోహైల్, మౌజమ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ పరిరక్షణకు నిరంతర పోరాటం

- మండల అధ్యక్షులు నర్సింహులు

మిడ్జిల్ : విద్యారంగ పరిరక్షణ కోసం టీఎస్ యూటీఎఫ్ నిరంతరం శ్రమిస్తూ పోరాటం కొనసాగిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యే లక్ష్యంగా తెలంగాణ టీఎస్ యూటీఎఫ్ పనిచేస్తుందని యూటీఎఫ్ మండల అధ్యక్షులు ఆర్ నర్సిములు , ప్రధాన కార్యదర్శి వెంకటయ్యలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాల ఆవరణలో 2024 టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్‌ను మండల విద్యాధికారి మంజుల దేవి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగా పరిరక్షణ కోసం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిరంతరం టీఎస్ యూటీఎఫ్ పని చేస్తుందని తెలిపారు. అంతకుముందుకు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి వెంకటయ్య ,జెడ్పీహెచ్ఎస్ మిడ్జిల్ గజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి , అయ్యవారిపల్లి , సుధాకర్ , మండల కమిటీ సభ్యులు శ్రీనివాసులు, రవికుమార్, రమేష్, విజయకుమార్, హర్యా, విజయభాస్కర్ , నర్సిములు కృష్ణయ్య , ప్రభావతి , నాగేశ్వరి, పరశు రాములు, మండలంలోని ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

గొప్ప సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే

నవ తెలంగాణ -
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్ కర్నూల్ పట్టణంలో "తెనుగోళ్ల విద్యావంతుల వేదిక" అధ్యక్షులు డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ ఆధ్వర్యంలో సావిత్రీభాయి పూలే జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ వేల సంవత్సరాలకు పూర్వమే భారత భూభాగంపై విద్య, వేదాలు, శాస్త్రాలు, పురాణాలు ఉన్నా, నిమ్న వర్గాలకు, స్త్రీలకు మాత్రం కుట్రపూరితంగా విద్యను అగ్రవర్ణాలు నిషేధించాయి. ఈ నిషేధపు గోడలను పగులగొట్టి నిమ్న వర్గాలకు విద్యనందించిన తొలి గురువు సావిత్రీభాయి పూలే అని అన్నారు.ఒక ప్రాంతం గాని, ఒక జాతి గాని అభివృద్ధి కావాలంటే విద్య ప్రధానమైనది.ఆ విద్యను అంద కుండా అగ్రవర్ణాలు కుట్ర చేసినప్పుడు ఆ కుట్రను చేధించిన వ్యక్తి సావిత్రీభాయి అని,మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధ చెందడానికి విద్య కారణమని, ఆ విద్య అందడానికి సావిత్రీభాయి పూలే కారణమని, సావిత్రిబాయి పూలే జయంతిని భారతదేశ ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారసొసైటీ జిల్లా చైర్మన్ వాకిటి ఆంజనేయులు, చెన్నకేశవ్, రాములు, శోభన్,లక్ష్మయ్య,రాజు, బాలరాజు, సుబ్బయ్య,శివయ్య,సుధాకర్, భగవేని నరసింహులు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ : కేవీపీఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలను సీఐటీయూ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం కేవీపీఎస్ టౌన్ కార్యదర్శి ఆదివిష్ణు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కేవీపీఎస్‌జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య , రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. మాణిక్యం రాజులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 1831 జనవరి మూడో తారీఖున మహారాష్ట్రలోని సతారా జిల్లా నయాగ మన గ్రామంలో ఒక రైతు కుటుంబంలో జన్మించిందన్నారు. 1947 నాటికి తన భర్తతో కలిసి శూద్రకులాల బాలికల కోసం పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ఆమె ప్రారంభించారని పేర్కొన్నారు. ఆ రోజుల్లోనే స్త్రీ పురుష సమానత్వం పై అనేక చైతన్య కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. శూద్రులు అస్పృశ్యుల విద్య కోసం ఆమె నిత్యం పరితపించారు. విద్య ద్వారానే సమాజ మార్పు జరుగుతుందని గుర్తించిన పూలే దంపతులు అందరికీ విద్య కోసం అహర్నిశలు శ్రమించారన్నారు. కానీ నేటి పాలకులు విద్యను ప్రైవేటు పరం చేస్తూ పేదలకు సామాన్యులకు విద్యను దూరం చేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యారంగంలో మను వాద చాందసభావాలను చూపి స్తున్నారు మూడవ విశ్వాసాలను అశాస్త్ర భావాలు అబద్దా లను ఆయుధాలుగా వాడుకొని కేంద్రంలోని బిజెపి సర్కార్ విద్యారంగాని పూర్తిస్థాయిలో క లుషితం చేస్తున్నది కావున సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని మనమం దరము విద్యా వైద్యం పేదలందరికీ అందుబాటులో అందించే విధంగా ఉద్య మాలు నిర్వహించాలని కోరారు. అప్పుడే పేదల బతుకులు మార్పు వస్తుందని అన్నారు. దళితులు గిరిజనులు నేటికీ దాడులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మహిళలకు సావిత్రీ బాయి పుస్తకాలను అందించి సత్కరించారు. ఈ పుస్తకాలు చదివి అందరూ సావిత్రీబాయి పూలే వలె పేదలకు చదువు చెప్పాలని కోరారు. కార్యక్ర మంలో కేవీపీఎస్ టౌన్ కార్యదర్శి ఆది విష్ణు, నాయకులు శీను, భారతమ్మ, పుష్ప, లక్ష్మీచంద్రకళ, నజ్మా బేగం,నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో..

ఈ దేశంలో గొప్ప సంఘసంస్కర్త సావిత్రీబాయి పూలే అని ఐద్వా జిల్లా కార్యదర్శి పద్మ , ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భరత్ అన్నారు. బుధవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 193వ జయంతి సందర్భంగా రిషి జూనియర్ కళాశాలలో సెమినార్ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఐద్వా జిల్లా కార్యదర్శి వీ. పద్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భరత్ హాజరై వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే అనగానే అందరికీ జ్యోతిరావు పూలే భార్యగానో, లేదంటే తొలి మహిళా ఉపాధ్యాయు రాలుగానే మాత్రమే తెలుసునని అన్నారు. భారతీయ - బాల్యవివాహాలు సమాజంలో ఏళ్లుగా పాతుకుపోయిన సామాజిక కుల వివక్ష, అంటరానితనం, సతీ సహగమనం ఉద్యమాలలో బాల్యవివాహాలు, మూఢ నమ్మకాల వాచికల పంటి ఉద్యమంలో ప్రత్యక్షంగా భాగస్వామిలయ్యారని తెలిపారు. . దేశంలో తీవ్రమైన ప్లేగు వ్యాధి సంభవించినప్పుడు వీరు 2000 బాలికలను అక్కున చేర్చుకొని పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. అలాగే మహారాష్ట్ర జనజీ అతలాకుతలం చేసిన కరువు, ప్లేగు విజృంభణ పరిస్థితుల్లోనూ పేదల పట్టి విరాళాలు సేకరించి, మంది పిల్లలకు భోజనాలు పెట్టించింది. ప్లేగు వ్యాధి సోకిన పేదలకు సేవలందించారు. చివరికి 1897 మార్చి 10న ఆమె మరణానికి కారణమైందని అన్నారు. కార్యక్రమంలో జిల్లాకమిటీ సభ్యులు నందు శ్రీనాథ్ నాయకులు మల్లేష్ రాము, స్వప్న రాధిక ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల : చదువుల తల్లి సామాజిక విప్లవ మూర్తి



సావిత్రిబాయి పూలే192 వ జయంతి సందర్భంగా కేవీపీఎస్ ఆధ్వర్యంలో జడ్చర్ల సీఐటీయూ ఆఫీసు ఆవరణలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా నాయకురాలు లక్ష్మీదేవి మాట్లాడుతూ 1848లో మొట్ట మొదటిసారిగా 9 మంది విద్యార్థులతో ఒక బాలికల పాఠశాలను స్నేహితులతో కలసి సమర్థవంతంగా నడిపారన్నారు. తన లక్ష్యం కోసం నిలిచి 1870 సంవత్సరంలో దేశవ్యాప్తంగా తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. ఆ సమయంలో అనాథ బాలికలకు కరువు పీడిత పేద పిల్లల కోసం ఒక వసతి గృహాన్ని నడిపించారన్నారు. సావిత్రీబాయి అందరికీ చదువుకోసం అహర్నిశలు తపిస్తే నేటి పాలకులు కొనుక్కోగలిగిన కొందరికే చదువును అందించే బాధ్యత నిర్వహిస్తున్నారు.విద్యార్థుల భావిష్యత్‌ను తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుం టుందని చెప్పిన కొఠారి కమిషనర్ సిఫార్సులను పాలకులు పట్టించుకోవడం లేదు కాసులు ఉన్న వారికే కార్పొరేట్ విద్య కటిక దరిద్రం అనుభవిస్తున్న వారికి ప్రభుత్వ బడిలో నాసిరకమైన విద్యను అందిస్తున్న దుస్తుతి నెలకొంది విద్యా, వైద్యం ,ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటు కార్పొరేట్, శక్తుల చేతుల్లో ఉండకూడదని ఆ రెండు ఎల్లప్పుడూ ప్రభుత్వ సంక్షేమ రంగంలో ఉండాలని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి టీ సత్యయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోలే జగన్ ,ఎండి మున్నా ఐద్వా సంఘం లక్ష్మి దేవి, రాని, జమున ,తదితరులు పాల్గొన్నారు.

హన్వాడ : మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర సావిత్రీబాయి పూలే జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ బాలరాజు ముఖ్యఅతిథిగా హాజరై ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే అని అన్నారు. మహిళలకు విద్య అవసరమని వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందు ఉండాలి అనే ఉద్దేశంతో పాఠశాల ఏర్పాటు చేసి మహిళలకు చదువు నేర్పించాలన్నారు. అప్పటి పరిస్థితుల్లో ఆమెపై అనేక దాడులు అగ్రవర్ణాలు చేశారని అన్నారు. అయినా ధైర్యాన్ని కోల్పోకుండా ఎన్ని అడ్డంకులు ఎదురైనా మహిళల చదువు అనేది ముఖ్యమని తాటిచెప్పిన గొప్ప మహనీయురాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కిరణ్, వెంకటయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ : సావిత్రీబాయి పూలే 193వ జయంతి పురస్కరించుకొని వెల్దండ మండల కేంద్రంలో బుధవారం ఘన నివాళి అర్పించారు . ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అణగారిన వర్గాలకు, మహిళలకు కనీస చదువు అర్హత లేని సమయంలో, బడుగుల వాడల్లో చదువుల తల్లిగా మారి మొట్ట మొదటి ఉపాధ్యాయురాలుగా మారిందన్నారు. సావిత్రీ బాయి పూలే పేద వారికి చదువు ను నేర్పించారని అన్నారు.సావిత్రీబాయి పూలే నీటి తరాలకు ఆదర్శ మన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ భూపతి రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్, మత్స్యశాఖ డైరెక్టర్ క్యాసారంవెంకటయ్య , మోక్తాల శేఖర్, వెంకట య్య గౌడ్, ముది రాజ్ సంఘం మండల అధ్యక్షులు బాధపెల్లి మల్లేష్ కార్యదర్శి శంకర్ , కోశాధికారి చంద్రయ్య , యూత్ అధ్య క్షులు బొక్కల శీను, లింగం , మల్లయ్య , శ్రీను , శ్రీశైలం, దేవేందర్,మల్లేష్ ,బాలకృష్ణ ,శ్రీను , శివ పాల్గొన్నారు.







కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రారంభం



బాలానగర్ : జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పేద విద్యార్థులకు ఒక పూట భోజనం పెట్టడానికి దృఢ సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. పేద మధ్యతరగతి విద్యార్థినీ, విద్యార్థులు సక్రమముగా భోజనం తెచ్చుకోకపోవడంతో ఆకలికి అలమటిస్తున్న వారిని దృష్టిలో పెట్టుకొని ఈ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టినట్లు ఎమ్మెల్యే అన్నారు. ఎమ్మెల్యే సొంత నిధులతో జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని బాలానగర్ మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం నుంచి అమలైనట్లు పేర్కొన్నారు. నియోజక వర్గంలోని ఐదు కళాశాలలో 1300 మంది విద్యార్థులకు సౌకర్యం.. మధ్యాహ్న భోజన కార్యక్రమం ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేసిన కళాశాల యజమాన్యం, విద్యార్థులు. జడ్చర్ల నియోజకవర్గంలోని ఐదు ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో చదువుతున్న పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు కుటుంబ పరిస్థితులు ,ఆర్థిక ఇబ్బందుల వల్ల మధ్యాహ్న భోజనం తెచ్చుకోలేక కళాశాలకు సక్రమంగా హాజరు కావడం లేదని, ఇట్టి విషయాన్ని గుర్తించిన జడ్చర్ల ఎమ్మెల్యే నియోజకవర్గంలోని ఐదు కాలేజీల్లో చదువుతున్న దాదాపు 1300 మంది విద్యార్థుల ఆకలి తీర్చడం కోసం అన్ని కళాశాలలో బుధవారం నుంచి భోజన సదుపాయం ప్రవేశపెట్టినట్లు తెలిపారు. బాలానగర్ మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఎమ్మెల్యే సొంత నిధులతో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేను రాజకీయాలకు డబ్బులు సంపాదించడం కోసం రాలేదు.. నిరుపేద కుటుంబాల పిల్లలకు సేవ చేయాలని లక్ష్యంతో రాజకీయాల్లోకి రావడం జరిగిందన్నారు. కళాశాల అభివృద్ధికి సంబంధించి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కళాశాలలో ఉపాధ్యాయులు బోధిస్తున్న విద్యాభ్యాసాన్ని సక్రమంగా అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచిం చారు. కళాశాలలో మినరల్ వాటర్ నిమిత్తం ఎమ్మెల్యే రూ.50వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. మధ్యాహ్నం భోజనం కార్యక్రమం పట్ల కళాశాల యజమాన్యం, విద్యార్థులు వర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్. మాజీ మండల అధ్యక్షులు ఆది రమణారెడ్డి. వెంకటేశ్వర రెడ్డి. వెంకట్ రెడ్డి .వెంకట్ నాయక్. జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ తిరుపతి. బోడజన్నంపేట యాదయ్య .మురళీధర్ .హరి సింగ్ నాయక్ గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు అభిమా నులు నాయకులు, కళాశాల యజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్పపడి పూజ

మహబూబ్ నగర్ : జిల్లా కేంద్రంలోని సుభాష్ కాంప్లెక్స్ లో బుధవారం భక్తిశ్రద్ధలతో అయ్యప్పపడిపూజ నిర్వహిచారు. శబరిమలయాత్రకు వెళుతున్న జిల్లాలోనే సీనియర్ గురుస్వాములను పుట్టి రమేష్ చందర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. 42సార్లు అయ్యప్పదీక్ష చేపట్టిన ముత్యం గురుస్వామిని, 38వ సారి దీక్షచేపట్టిన విజయ్ కుమార్ స్వామి ని, 35సార్లు దీక్ష చేపట్టిన సురేష్ చందర్ గురుస్వామి, మోనేష్ గురుస్వామిలను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ముత్యం గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష ద్వారా మానసిక ప్రశాంతత, నిర్మలత్వం, క్రమబద్ధమైన అలవాట్లను అలవర్చుకొని ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవచ్చని అన్నారు. 41 రోజుల మండల దీక్షతో స్థిరతత్వ, 'భక్తి సాధనతో జీవిత సాఫల్యం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో పూర్ణ చందర్ స్వామి, డాక్టర్ శ్రవణ్ కుమార్, జగదీష్ చందర్, రామాంజనేయులు, బాలు, సాయి, వెంకటేశ్, కరుణాసాగర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



మిడ్జిల్ : కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తంగెళ్ళ అల్వాల్ రెడ్డి కుమారుడు మూడు రోజుల క్రితం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌లో బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందడంతో బుధవారం మండలంలోని వాడియాల గ్రామంలో ఆయన నివాసంలో స్థానిక బీ ఆర్ ఎస్ నాయకులతో కలిసి జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పరామర్శించారు. ఇంటికి పెద్ద కుమారుడు అకాల మరణం కుటుంబ సభ్యులను కాకుండా బంధువులను కూడా ఎంతో దుఃఖ సాగరంలో ఉంటారని తెలిపారు. ఇలాంటి ఆకస్మిక మరణం ఎంత శత్రువులకైనా రావద్దని తెలిపారు. మరణాన్ని గల కారణాలను తెలుసుకొని ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు ఇలాంటి సందర్భాలలో మనోధైర్యాన్ని కోల్పోవద్దని ధైర్యంగా ఉండాలని సూచించారు. సందర్భంగా ఆయన కుమారుడి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే వెంబడి జడ్పీ వైస్ చైర్మన్ కొడంగల్ యాదయ్య, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాండు, జిల్లా నాయకులు బాల్ రెడ్డి, బాలు, నాగేశ్వర్ జీ, సత్యం గుప్తా, శ్రీకాంత్, ప్రభాకర్ రెడ్డి, సుకుమారు, శ్రీనివాసులు, శంకర్, మంగలి నరసింహ, భీంరాజు, బంగారు, జగన్ గౌడ్ తిరుపతి నాయక్ తదితరులు ఉన్నారు.

తక్షణమే సస్పెన్షన్ ఎత్తివేయాలి : టీఎస్ యూటీఎఫ్

మహబూబ్ నగర్ : పట్టణంలోని మైనార్టీ గురుకుల కళాశాలలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్యకు ఉపాధ్యాయులను బాధ్యులను చేస్తూ, ఉన్నతాధికారులు 5 మంది ఉపాధ్యాయులు ఒక సెక్యూరిటీగార్డును సస్పెండ్ చేయడం సరైనది కాదని, ఇది శోచనీయమని, ఉపాధ్యాయుల ఆత్మస్థైర్యం దెబ్బ తీసే విధంగా ఉందని యూటీఎఫ్ నాయకులు ఆరోపించారు. తక్షణమే ఈ 6 గురు సస్పెన్షన్ను ఎత్తివేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్ వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కే రవికుమార్, గురుకుల పాఠశాల జిల్లా కన్వీనర్ సృజన, కో కన్వీనర్ జావేద్ లు , మైనార్టీ గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులు బుధవారం కలెక్టర్ జి రవి నాయక్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న రామ్ రెడ్డి అనే విద్యార్థి కుటుంబ సమస్యలు, తల్లి అనారోగ్యం పై భేంగతో ఒకటవ తేదీ తెల్లవారుజామున మూడు గంటలకు అందరూ నిద్ర పోయిన సమయంలో తరగతి గదిలో ఫ్యానుకు ఉరివేసుకొని మరణించినట్లు సీసీ కెమెరా ఫుటేజ్ లో ఉన్నా, అవి ఏవి పరిగణలోకి తీసుకోకుండా ఉపాధ్యాయులను బలి పశువులను చేయడం శోచనీయమని వారు అన్నారు. విద్యా బోధన చేయాల్సిన ఉపాధ్యాయులు వాచ్మెన్,సెక్యూరిటీ గార్డ్ డ్యూటీలను నిర్వహించాల్సిన పరిస్థితి దాపురించిందని, ఉన్నతాధికారులు ఉపాధ్యాయులకు సంబంధం లేని అంశాలకు ఉపాధ్యాయులను బాధ్యులను చేసి బలి చేయడం సరైనది కాదని అన్నారు. అన్ని గురుకుల పాఠశాలలకు కేర్ టేకర్లను, వార్డెన్లను, సైకాలజిస్టులను ఇతర సిబ్బందిని నియమించి గురుకుల ఉపాధ్యాయులపై ఉన్న మానసిక, భౌతిక వత్తిళ్లను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులపై విధించిన సస్పెన్షన్ను ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే ఎత్తివేయాలని, లేనిచో టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.



విద్యా ప్రణాళికలు ఖచ్చితంగా అమలు చేయాలి

- కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్



నవతెలంగాణ - వనపర్తి

విద్యాశాఖ ద్వారా వచ్చే విద్యా ప్రణాళికలు ప్రతి పాఠశాలలో ఖచ్చితంగా అమలు జరగాలని కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రజావాణి హాల్లో జిల్లా, మండల విద్యా అధికారులు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లు, గెజిటెడ్ హెడ్మాస్టర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎఫ్.ఎల్.ఎన్., ఉన్నతి, లక్ష్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతం, లైబ్రరీ పుస్తకాల సద్వినియోగం, విద్యా శాఖ ద్వారా అమలు చేస్తున్న ప్రణాళికలను అమలు చేయడంలో విఫలమౌతున్న పాఠశాలల పై సమీక్ష నిర్వహించారు. విద్యా శాఖ ద్వారా ఏదైతే విద్యా ప్రణాళికలు 5వ తరగతి వరకు విద్యార్థులకు కనీస అభ్యసన సామర్థ్యాలు ఎఫ్.ఎల్.ఎన్., 6 నుంచి 9వ తరగతి విద్యార్థులకు ఉన్నతి, 10వ తరగతి విద్యార్థులకు లక్ష్య కార్యక్రమం అన్ని పాఠశాలల్లో పకడ్బందీగా అమలు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల అభివృద్ధి అధికారులు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ లు నిరంతరం తమ పరిధిలోని పాఠశాలలను పర్యవేక్షించాలని ఎక్కడ అలసత్వం జరుగుతుందో గుర్తించి నోటీస్ లు జారీ చేయాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలని లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులు గత మూడు నెలల్లో 50 శాతం కన్నా తక్కువ హాజరుశాతం ఉన్న విద్యా ర్థుల వివరాలు సేకరించి నివేదిక ఇవ్వాల్సిందిగా సూచించారు. గైర్హాజరు అవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు, ఊరి పెద్దలతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సరాసరి హాజరు శాతం 85 శాతం పైన ఉండాలని సూచించారు. కాంప్లెక్స్ హెడ్మా స్టర్ లు, మండల విద్యా అధికారులు తరచుగా పాఠశాలకు సందర్శించి పర్యవేక్షించాలని ఆదేశించారు. త్వరలోనే 2,3 మండలాల ఉపాధ్యాయులతో కలిసి సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి పాఠశాలలో టీచింగ్ ప్లాన్ ఉండాలని దానిని అమలు చేయాలని సూచించారు. 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, ప్రేరణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, డి. ఈ. ఒ కార్యాలయ అధికారులు, ఎం. ఈ. ఓ లు, క్లస్టర్ హెడ్మాస్టర్ లు, గెజిటెడ్ హెడ్మాస్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

'ప్రజాపాలన'ను సద్వినియోగించుకోవాలి

వీపనగండ్ల : ప్రజా పాలన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు చక్ర వెంకటేష్, వెంకట రాజయ్య, మండల స్పెషల్ అధికారి సుధాకర్ రెడ్డి తహసీల్దార్ వరలక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని కల్వరాల గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాల అమలు కోసం ప్రజా పాలన కార్యక్రమాన్ని గ్రామీణ స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని అర్హులైన వారందరూ దరఖాస్తులు చేసుకోవాలని కోరారు అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని, ఎవరు ఆందోళన చెందవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి డాకేశ్వర్ గౌడ్, పంచాయతీరాజ్ ఏఈ వరుణ్ తేజ్, పంచాయతీ కార్యదర్శులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం : కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేద ప్రజలందరికి



సమన్యాయ పాలన అందుతుందని మండల కాంగ్రెస్ నాయకులు అక్కల మహదేవన్ గౌడ్ అన్నారు. బుధవారం మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామంలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజల సంక్షేమం కోసం ఆరు గ్యారంటీలను తప్పక అమలు చేస్తారన్నారు. అక్రమాలకు పాల్పడకుండా సంక్షేమ పథకాలు అందుతాయని సూచించారు. ప్రజలందరూ ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మల్లిఖార్జున్, ఎంపీడీఓ నాగేందర్, సర్పంచ్ శివశంకర్,ఉప సర్పంచ్ మనివర్ధన్, ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు గజ్జల నాగన్న, వడ్డే కృష్ణ,ఖాజా మైనోద్దీన్, చింతకుంట శేఖర్, నాగరాజు యాదవ్,చెట్ల సాయిలు, చిన్నారెడ్డి, లక్ష్మయ్య, రాములు, శ్యామ్ సన్, నజీర్, నరేందర్ గౌడ్, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత



ఆత్మకూరు : మండలంలోని బాలకిష్ట పురం గ్రామానికి చెందిన ఈశ్వర్ నాయక్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. వీరి ఆర్థిక పరిస్థితులు బాగోలేకపోవడంతో ఆస్పత్రి బిల్లులు చెల్లించలేని పరిస్థితులు ఉండడంతో ఇట్టి విషయాన్ని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి తెలియపరచగా ఆయన ప్రభుత్వం నుంచి రూ.1,25,000లు మంజూరు చేయించారు. ఇట్టి ఎల్ఓసీ బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి , రాష్ట్ర కల్లు గీత సంఘం చైర్మన్ కే.నాగరాజు గౌడ్, మండల అధ్యక్షుడు మహేందర్రెడ్డి ,పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, బాలకిష్ట పుర గ్రామ అధ్యక్షులు గంగియా నాయక్ ,ఆత్మకూరు మాజీ మండలాధ్యక్షుడు రహమతుల్ల, ఆత్మకూరు కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు,అనిత, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ

ఆత్మకూరు : అమరచింత పట్టణంలో బుధవారం అయ్యప్ప స్వాములు మహా పడి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వల్లకీ నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి , టీపీసీసీ అధికార ప్రతినిధి రాష్ట్ర గౌడ సంఘం చైర్మన్ నాగరాజు గౌడ్ హాజరయ్యారు. పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం దగ్గర అన్నదానం నిర్వహించారు. పట్టణ, గ్రామాల ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.



రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన.. విద్యార్థినికి సన్మానం

పెబ్బేరు : పెబ్బేరు మండల కేంద్రంలోని మాంటిస్సోరి ప్లే వే స్కూల్ కు చెందిన పదో తరగతి విద్యార్థిని బి.నందిని జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైంది. దీంతో నందినిని పాఠశాల డైరెక్టర్ డి. రాజేందర్ గౌడ్ సర్టిఫికేట్ తో పాటు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీ ఇ టీ మహేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



సామాజిక విప్లవకారిణి సావిత్రీబాయి పూలే

- ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతి
- జిల్లా కేంద్రంలో పూలేకు ఘన నివాళి



నవ తెలంగాణ - వనపర్తి

సామాజిక విప్లవకారిణి సావిత్రీబాయి పూలే అని ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతి అన్నారు. సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలను వనపర్తి జిల్లా కేంద్రంలోని కళాశాలలో బుధవారం ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధునిక భారతదేశంలో మొట్టమొదటిగా బ్రాహ్మణీయ కులతత్వ సంస్కృతి, మత వ్యవస్థల పై యుద్ధం ప్రకటించిన వ్యక్తులు జ్యోతిరావు పూలే, ఆయన భార్య సావిత్రీ బాయి అన్నారు. కరుడుగట్టిన బ్రాహ్మణిజం కబంధహస్తాల నుంచి స్త్రీ జాతి కి విముక్తి కల్పించిన మహా సంకల్పి మాతృమూర్తి, స్త్రీ జాతి ఆణిముత్యం సావిత్రిబాయి పూలే అన్నారు. స్త్రీ బయటకు వెళ్లాలంటే పరదా వేసుకోవాలని శాసించిన సమాజాన్ని చీల్చి సమస్త భారత మహిళా లోకానికి స్వేచ్ఛా, స్వాతంత్రాలు ప్రసాదించిన మానవి సావిత్రిబాయి అని గుర్తు చేశారు. తను చదువుకుని సాటి స్త్రీలకు విద్య చెప్పడానికి రాళ్లు, రప్పలు, పేడ మీద పడుతున్న వాటిని పువ్వుల్లా భావించి లక్ష్యసాధనలో వెనకడుగు వేయలేదన్నారు. పురుషులే కాదు సాటి స్త్రీల సూటిపోటి మాటలతో ఆశీర్వచనాలుగా స్వీకరిస్తూ ముందుకు సాగిన మహిమాన్విత స్త్రీ మూర్తి సావిత్రిబాయి పూలే అన్నారు. వేల సంవత్సరాలుగా భారత స్త్రీ కి విద్య అందుబాటులో లేదన్నారు. ఆవిద్య విజ్ఞాన జ్యోతినీ స్త్రీ జాతికి ప్రసాదించిన సాహసనారి అన్నారు. మనువాదుల చెర నుండి విడిపించి భారత స్త్రీ జాతికి విముక్తి అందించింది సావిత్రిబాయి అని గుర్తు గుర్తు చేశారు. నవజాతికి ఒక రోల్ మోడల్, ఒక స్త్రీగా, వ్యక్తిగా, భార్యగా, తల్లిగా, సమాజ హితకారిణీ గా ఒక వ్యక్తి ఎలా ఉండాలో నిరూపించిన ఆదర్శనారి సావిత్రిబాయి పూలే అన్నారు. భార్యాభర్తల అనుబంధానికి ఆమె పత్రిక, జీవితంలో ఆమె నిర్వహించిన ప్రతి పాత్ర మహిళా లోకానికి ఆదర్శమన్నారు. మనందరికీ అనుసరణీయం అర్ధాంగికి నిజమైన అర్థం చెప్పిన ఆదర్శనారి అన్నారు. భారతీయ మహిళా శిరోమణి సావిత్రిబాయి పూలే మహాత్మ జ్యోతిరావు పూలే అర్ధాంగి అన్నారు. భారత స్త్రీ జాతికి తొలిగా అక్షరాభ్యాసం చేశారని, బతుకు పోరు లో విద్య అవసరాన్ని విడమర్చి చెప్పార న్నారు. మహిళ విద్యావంతురాలైతే జాతీయ మహోన్నతికి ఎదుగుతుందని, లోకానికి చాటిచెప్పిన భారత తొలి ఉపాధ్యాయురాలు, కుల వ్యతిరేక ఉద్యమంలోనూ స్త్రీ హక్కుల పోరాటం లోను సావిత్రిబాయి నిర్వహించిన పాత్ర సాటిలేనిది పితృస్వామ్యానికి కుల వ్యవస్థకు వ్యతిరేకంగా 19వ శతాబ్దంలో జరిగిన సామాజిక ఉద్యమాల అన్నిటిలోనూ నాయకత్వ స్థానాల్లో కనబడే మహిళ సావిత్రిబాయి ఒక్కతే స్త్రీలు అణగారిన కులాలు చేసే ప్రతి ఘటన పోరాటానికి ఆమె గొప్ప ప్రోత్సాహాన్ని అందించింది భారత దేశంలో మొట్టమొదటి మహిళా పాఠశాల స్థాపించిన.. మహిళా సంఘాలు కూడా నెలకొల్పింది, భర్త చితిని తానే నిప్పంటించి దహన సంస్కారాలు నిర్వహించిన సావిత్రీ బాయి తెగువ చూసి దేశం దిగ్భ్రాంతి చెందింది ఆమె భర్త అడుగుజాడల్లో నడిచి సాంప్రదాయ పతివ్రత కాదని స్వతంత్ర వ్యక్తిత్వం గల అరుదైన స్త్రీ అని చెప్పడానికి ఈ ఒక్క సంఘటన చాలు..తన భర్తతో పాటుగా హుందాగా తలెత్తుకుని నడిచిన సావిత్రిబాయి జీవితం...భారత స్త్రీ విముక్తి కి నిజమైన ఆదర్శంగా నిలిచి ఉంటుందన్నారు. 19వ శతాబ్దంలో ఆమె సాధించిన కృషి ముందు మనం తల వంచక తప్పు లేదన్నారు. సావిత్రీబాయి పూలే ఏ విప్లవాత్మకమైనలక్ష్యాన్ని సాధించాలని జీవితాంతము తపించిందో ఆ లక్ష్యం ఈ నాటికీ సామాజిక ప్రజాస్వామిక వాదుల ముందు సవాలుగానే నిలిచిందని గుర్తు చేశారు. సామాజిక, సాంస్కృతిక పరివర్తన పోరాటాలకు స్ఫూర్తినిస్తూ మన ఆశయాలను వాస్తవ చరణాలుగా మార్చుకునే శక్తిని అందిస్తూ నిరంతర స్ఫూర్తి ప్రదాతగా నిలవడమే సావిత్రిబాయికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ కృష్ణయ్య , ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ లక్ష్మి , సహాయ కార్యదర్శి సాయిలీల, రేణుక కవిత ,కాలేజీ తిరుమల రావు నరసింహ , కవిత, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

పెబ్బేరు : సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను పెబ్బేరు మండలంలో ఘనంగా నిర్వహించారు. పెబ్బేరు సుభాష్ చౌరస్తాలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు ఘనపురం కృష్ణయ్య సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేశారు. మండలంలోని కొత్త సూగూర్ గ్రామంలో మండగేరి వీధి ప్రాథమిక పాఠశాల లో గ్రామ సర్పంచ్ జూదం వెంకటేష్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ జూదం వెంకటేష్ మాట్లాడుతూ భారతదేశంలో సావిత్రిబాయి తొలి ఉపాధ్యాయురాలు మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అనేక కార్యక్రమాలు చేపట్టాలని కొనియాడారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో మహిళలు స్వశక్తిగా ఎదగాలని, అన్ని రంగాలలో ముందుకెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో దయానందు పాఠశాల ఉపాధ్యాయురాలు సుమతి, శ్వేత, మహేష్, రాజశేఖర్, అంగన్వాడీ టీచర్ మంజుల, ఆయా రేవతి, స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండల కేంద్రంలో బాలికల ఉన్నత పాఠశాల ఆవరణంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు సావిత్రీబాయి పూలే విగ్రహానికి కేవీపీఎస్ మండల అధ్యక్షులు శరత్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్ ,కృష్ణ, రఘు, సహదేవుడు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : అమర్ చింత పట్టణంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే192వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు. శ్యాంసుందర్. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం.జిల్లా ఉపాధ్యక్షులు అజయ్ ఆమె చిత్రపటానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1831జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని నైగాన్ పట్టణంలో జన్మించిన సావిత్రీ బాయి పూలే 1848జనవరి 1న. తన భర్త జ్యోతిరావు పూలే తో కలిసి మహారాష్ట్రలోని పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను స్థాపించారని కొనియాడారు. సమాజంలో కులతత్వం పురుషాధిక్యత ధోరణులకు వ్యతిరేకంగా ఆమె నిరంతరం పోరాటం కొనసాగించారు భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా రచయిత్రిగా అనేక విశిష్ట సేవలు అందించారని ఆమె సేవలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో. పెద్ద బాలరాజు. శ్యాంసుందర్. బొగ్గు రఘు. రవి, గోపి, నాగరాజు, జాన్..నరసింహ తదితరులు పాల్గొన్నారు







వంద రోజుల్లో ఆరు గ్యారెంటీల అమలు

- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



పెబ్బేరు: పదేళ్ల పాలనలో అవినీతి, అక్రమాలకు పాల్పడిన ప్రతి ఒక్కరి భరతం పట్టడం ఖాయమని దోసుకొని దాసుకున్న సొమ్మును తప్పకుండా రికవరీ చేస్తామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా పెబ్బేరు మండలం వై శాఖపురం, రంగాపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. గత 10 ఏళ్ల కాలంలో వనపర్తి మంత్రిగా చలామణి అయిన నాయకుడు పెబ్బేరు మండలంలోని దేవాలయ భూములు, ప్రభుత్వ భూములు కబ్జా చేసుకున్నారని నేటి ఇందిరమ్మ రాజ్యంలో భూ కబ్జాలకు పాల్పడిన ప్రతి ఒక్కరి నుంచి కచ్చితంగా రికవరీ చేస్తామని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో గ్రామ గ్రామం నుంచి వేల సంఖ్యలో దరఖాస్తులు అందుతున్నాయని దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క లబ్ధిదారుడికి కచ్చితంగా ప్రభుత్వ సహాయం అందుతుందని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తు అందిన వంద రోజుల్లో ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందుతాయి అందుకు సంబంధించి వారికి ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక యూనిక్ కోడ్ ను క్రియేట్ చేస్తుందని ఆయన పేర్కొన్నారు ఈ యూనిక్ కోడ్ తో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్క లబ్ధిదారుడి వివరాలు పొందుపరచబడి ఉంటాయని ఆయన అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఇంటికి లబ్ధి చేకూరుతుందని ఎవరు కూడా అధైర్య పడకూడదని ఆయన సూచించారు. అంతకుముందు జెడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి జెడ్పిటిసి పద్మ మాట్లాడిన వాటికి ఎమ్మెల్యే మెగా రెడ్డి సమాధానం ఇస్తూ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని అన్నారు.

రంగాపూర్‌లో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం..

ప్రజా పాలనలో భాగంగా మండలంలోని రంగాపురం గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే మెగా రెడ్డికి నాయకులు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ప్రజలు కార్యకర్తలు పూలతో ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ అనంతరం గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమానికి వస్తున్న సందర్భంగా పూలు చల్లుతూ ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ లోకనాథ్ రెడ్డి, జెడ్పిటిసి పద్మా వెంకటేష్, వైస్ ఎంపీపీ కోట్ల బాలచంద్రారెడ్డి, సర్పంచులు రవికుమార్, గట్టయ్య, రవీందర్ నాయుడు, బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, నాయకులు రామచంద్రారెడ్డి, విజయవర్ధన్ రెడ్డి, రంజిత్ కుమార్, సురేందర్ గౌడ్, వెంకటేష్ సాగర్, వెంకటరమణ, భాను ప్రకాష్ రెడ్డి,దయాకర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, రామ్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, సత్య రెడ్డి, వీరస్వామి నాయుడు, నరసింహనాయుడు, చంద్రయ్య, ప్రత్యేక అధికారి మేఘారెడ్డి, తాసిల్దార్ లక్ష్మి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



చంద్రబాబును కలిసిన రామన్ గౌడ్



పెబ్బేరు : తెలంగాణ రాష్ట్రం లో తెలుగుదేశం పార్టీ బలోపేతం చేయాలని తెలుగుదేశం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎస్.రామన్ గౌడ్ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని బుధవారం కలసి విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ క్యాడర్ ఇప్పటికి బలంగా ఉందని, తమరు ప్రత్యేకంగా దృష్టి పెట్టి పార్టీ బలోపేతం కావడానికి చేర్యాలు తీసుకోవాలని కోరినట్లు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ తెలంగాణ అధ్యక్షులుని తొందరలో నియమించి రాష్ట్ర కార్యవర్గం ఏర్పాటు చేయడంతో పట్టు అనుబంధ సంఘాల కార్యవర్గని కూడా నియమిచాలని విజ్ఞప్తి చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో, మండలలో కార్యవర్గం ఏర్పాటు చేసి గ్రామస్థాయి నుండి పార్టీ ని ప్రతి ష్టంగా చేయవలసిన అవసరం ఉందని ,అలాగే రాష్ట్రంలో చాలా గ్రామాలలో ఉన్నా తెలుగుదేశం పార్టీ జెండా దిమ్మెలు, స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాలు శిథిలావస్థలో ఉన్నాయి కనుక వాటిని పునర్ నిర్మాణం చేయవలసిన అవ సరం ఉందని గుర్తు చేసినట్లు వినతిపత్రం తెలయచేయడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు గారికి 2024 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియచెనట్లు రామన్ గౌడ్ చెప్పారు.

దరఖాస్తుల స్వీకరణ

వనపర్తి : జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం వనపర్తి జిల్లాలో ఔట్సోర్సింగ్ కింద ఖాళీగా ఉన్న ఒక సహాయ పౌర సంబంధాల అధికారి పోస్టుకు దరఖాస్తులు స్వీకరిస్తున్న ట్లు జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 31వ తేదీ వరకు గడువుతో కూడిన ఈ పోస్టుకు ఏదైనా డిగ్రీ పూర్తి చేసి జర్నలిజంలో బ్యాచిలర్స్ డిగ్రీ లేదా ఏదైనా యునివర్సిటీ నుండి జర్నలిజంలో డిప్లమా పూర్తి చేసిన వారు అర్హులనీ తెలిపారు. నియామకం అయిన ఎ పీ.ఆర్.ఒ కు నెలకు రూ . 36,750 జీతం సైబర్ టెక్ అవుట్సోర్సింగ్ ఏజెన్సీ, హైదరాబాద్ వారి ద్వారా చెల్లించడం జరుగుతుంది. ఆసక్తి కలిగిన వారు జనవరి, 8, 2024 సాయంత్రం 5 గంటల లోపు తెల్ల కాగితం పై పేరు, విద్యార్హతలు, చిరునామా తదితర అన్ని వివరాలతో విద్యార్హత జిరాక్స్ కాపీలు జతపరచి జిల్లా పౌర సంబంధాల అధికారి, వనపర్తి, ఐ.డీ. ఓ సీ వనపర్తి, రూమ్ నెంబర్ 29లో ఇవ్వాలని సూచించారు.

బీజేపీ మతతత్వ పార్టీ కాదు

- కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించేందుకే వికసిత్ భారత్
- ఎంపీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకుంటా
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవుని సతీష్ మాదిగ

నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

బీజేపీ మతతత్వ పార్టీ కాదని , అన్ని మతాలను గౌరవిస్తూ వారి హక్కులను కాపాడేందుకు ప్రధాని నరేంద్ర మోడీ నిరంతరం కృషి చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవుని సతీష్ మాదిగ అన్నారు . బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రతిష్ఠను పెంచుతూ ఎన్నో సాహసోపేత నిర్ణయాలను తీసుకోవడం జరిగిందని వివరించారు. ప్రపంచ దేశాలు నేడు భారతదేశం వైపు చూస్తున్నాయని, ఎన్నో క్లిష్ట పరిస్థితుల్లో ఆ దేశాలకు సహాయం చేశారని గుర్తు చేశారు. ప్రాంతీయ పార్టీలతో ఎలాంటి ప్రయోజనం లేదని రాబోయే పార్లమెంటు ఎన్నికలు రెండు జాతీయ పార్టీల మధ్య ఉంటాయని అన్నారు. ముస్లింల హక్కుల కాపాడేందుకు త్రిపుల్ తలాక్ బిల్లును తీసుకురావడం జరిగిందని పరిశ్రమలను ఏర్పాటు చేయడంతో పాటు అనేక నిర్ణయాల వల్ల నరేంద్ర మోడీ విశ్వ గురువుగా మారారని తెలిపారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో 400 స్థానాలలో విజయం సాధించి తమ రికార్డును తామే బద్దలు కొడతామని అన్నారు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరించేందుకు ఉమ్మడి జిల్లాలో 14 ప్రచార రథాలు పర్యటిస్తున్నాయని తెలిపారు. రెండు పార్లమెంట్ స్థానాలలో విజయం సాధిస్తామని అన్నారు. స్థానికుడిగా పార్లమెంటు టికెట్ కేటాయించాలని పార్టీకి దరఖాస్తు చేసుకుంటానని పార్టీ ఎవరికి టికెట్ కేటాయించిన విజయానికి కృషి చేస్తానని , ఉమ్మడి జిల్లాలో రెండు స్థానాలలో విజయం సాధిస్తామన్నారు. వర్గీకరణ పై ఈ నెల 17న సుప్రీంకోర్టు తీర్పు వెలువడిచిన తర్వాత కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిడబెట్టుకుంటుందన్నారు.

ఆర్థిక సాయం



వీపనగండ్ల : కేంద్రంలో ఉన్నత పాఠశాలలో 2000 సంవత్సరంలో పదో తరగతి చదివిన వీపనగండ్ల గ్రామానికి చెందిన విగ్నేష్ కంప్యూటర్ ఆపరేటర్ అనారోగ్యానికి గురికాక అతనితోపాటు పదవ తరగతి చదివిన ఎర్రవల్లి ఎంపీటీసీ ఎల్కూరు శ్రీనివాసులు , బుధవారం అతని ఇంటికి వెళ్లి రూ.20 వేల ఆర్థిక సాయం నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం సర్పంచ్ మధు నాయుడు గోపాల్ దిన్నె మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, బలరాం, జానకిరామ్, యువరాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, కటిక శంకర్ జి సహ విద్యార్థులు వేటూరి కురుమయ్య, గంగులుయాదవ్ , వీరబాబు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మదనాపురం : మండలంలోని అజ్జకోలు గ్రామానికి చెందిన హరిజన్ చిన్న గట్టన్న 79 సంవత్సరాలు, హరిజన్ సుగుణమ్మ 74 సంవత్సరాలు వ్యక్తులు బుధవారం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్,సర్పంచ్ వాకిట బ్రహ్మమ్మ సత్యం ఇద్దరు వేర్వేరుగా గ్రామ నాయకులతో కలిసి కుటుంబాలను పరామర్శించి భౌతిక కాయాలకు పూలమాలలతో సంతాపం తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించి ధైర్యానిచ్చారు. పరామర్శించిన వారిలో పాటు ఎంపీటీసీ కావలి రాములు, డైరెక్టర్ కుర్వ నరసింహులు, నాయకులు కాగితాల రాంరెడ్డి, కుర్వ బుచ్చన్న, రాములు గౌడ్, పరుషరాం రెడ్డి,లక్ష్మన్న, వాకిట కృష్ణయ్య, జయచందర్, బోయినీ శ్రీను ,శాంత మూర్తి, బాలకిష్ట రెడ్డి,గుగ్గిల్ల వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నాగర్‌కర్నూల్
గురువారం జనవరి 4, 2024 www.navatelangana.com



నూతన సంవత్సర శుభాకాంక్షలు

నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కు విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని క్వాలిటీ కోఆర్డినేటర్ విద్యాసాగర్ మరియు జిల్లా డిఆర్పిలు కలిసి జెడ్ మొక్కతో బుధవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం డిఆర్పిలు 2023 లో విద్యాశాఖలో అమలు జరిగిన సమ్మర్ క్యాంప్, వెలుగు అభ్యాసమిత్ర, ఎఫ్ ఎల్ ఎన్, జాలి ఫోనిక్స్ కార్యక్రమాలపై సమగ్ర నివేదికను కలెక్టర్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్ లు శ్రీకాంత్, భాస్కర్ రెడ్డి, నరేందర్, రాఘవేంద్ర, మల్లేష్,రాజు నాయక్,శ్రీనివాస్, లక్ష్మణ్ అపర్ణ ,జానకి రాములు, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రాలను ఓపెన్ చేయాలి

– సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు



కందనూలు : నాగర్ కర్నూలు జిల్లాలో ఆధార్ కేంద్రాలు బంద్ చేయడం వల్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఆధార్ కేంద్రాలను ఓపెన్ చేయాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఏవో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ జిల్లాలో కేవలం 16 కేంద్రాలు మాత్రమే పనిచేస్తున్నాయని వివిధ కారణాలతో అనేక ఆధార్ కేంద్రాలను బంద్ చేశారని వాటిని వెంటనే ఓపెన్ చేయాలని జిల్లా అధికారులను కోరారు ప్రతి ప్రభుత్వ పథకానికి ఆధార్ అని చెప్పడం వల్ల ఈరోజు ఆధార అవసరం విపరీతంగా పెరిగిందని ఆధార్ లో మార్పులు అప్డేట్ లేకపోవడం వల్ల పేదలు ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని నాగర్ కర్నూల్ నియోజకవర్గం 5 మండలంలో ఒక్క ఆధార్ కేంద్రం కూడా పనిచేయడం లేదని దీనివల్ల రోజుల తరబడి ప్రజలు ఆధార్ అప్డేట్ కోసం పడిగాపులు కావాల్సి వస్తుందని వెంటనే జిల్లా అధికారులు చొరవ చూపి అదనంగా ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గుంపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు

క్యాలెండర్ ఆవిష్కరణ..



వెల్దండ : టీఎస్ యూటీఎఫ్ వెల్దండ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం వెల్దండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంపీడీవో శ్రీనివాసులు , మండల విద్యాధికారి శంకర్ నాయక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్యాలెండర్లను రిబ్బన్ కట్ చేసి ఓపెన్ చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర సభ్యులు చెన్నయ్య , మండల అధ్యక్షులు నాగభూషణం , కార్యదర్శి రవి నాయక్ , గౌరవఅధ్యక్షులు యాదగిరి , సభ్యులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జెడ్పీటీసీకి సన్మానం

పెద్దకొత్తపల్లి : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జొన్నాల బోగుడ గ్రామస్తులు ఎంపీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవుల దంపతులను బుధవారం శాలువాతో సన్మానించి నూతన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రేమానురాగాలు చూపుతూ శాలువాతో సన్మానించడం తమకెంతో సంతోషాన్ని ఇచ్చిందని , ఇలాగే భవిష్యత్తులో ప్రేమానురాగాలు కొనసాగాలని భగవంతుని కోరుకున్నట్లు జెడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్ర యాదవ దంపతులు భగవంతుని కోరుకున్నారు. మాజీ ఎంపీటీసీ బధ్య నాయక్ ,డాక్టర్ కురుమూర్తి, ధర్మేంద్ర, చంద్ర బండ తండ సర్పంచ్ రాంలాల్, మరికల్ ఉప సర్పంచ్ బొల్లే జగన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

– వీఆర్ఏల హక్కుల సాధన సమితి రాష్ట్ర చైర్మన్

కందనూలు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 20 వేల మంది వీఆర్ఏలు సుదీర్ఘమైన 88 రోజుల నిరవధిక సమ్మెలో భాగంగా చలో అసెంబ్లీకి పిలుపునిస్తే దిగివచ్చిన అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్ఏలను పర్మినెంట్ చేస్తామని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని మాట ఇచ్చి వివిధ రకాల డిపార్టెంట్లలో న్యూమరి పోస్టుల పేరుతో మూడు రకాల డిపార్ట్ మెంటల్ లో పదోన్నతులు కల్పించిన అప్పటి రాష్ట్ర ప్రభుత్వం వారికి ఐడీ కార్డులు ఇవ్వడంలో వేతనాలు చెల్లించడంలో సర్క్యులర్ జారీ చేయకపోవడంతో దాదాపు 8 మాసాలుగా వీఆర్ఏలకు వేతనాలు లేక వివిధ ప్రభుత్వ శాఖల్లో వెట్టిచాకిరి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి వేతనాలు చెల్లించడం కోసం అదేవిధంగా ఐడి కార్డులు మంజూరు కోసం వెంటనే సర్క్యులర్ జారీ చేయాలని నూతన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని అదేవిధంగా డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు లచ్చిరెడ్డి గారిని రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ గారిని కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు రాష్ట్రవ్యాప్తంగా వివిధ డిపార్టెంట్లో పనిచేస్తున్న 20 వేల మంది వీఆర్ఏల వేతనాల సర్క్యులర్ వెంటనే విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర ప్రభుత్వానికి అదేవిధంగా రెవెన్యూ శాఖ మంత్రికి 20000 మంది వీఆర్ఏలు తరఫున ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా వీఆర్ఏలు పాల్గొన్నారు.

కల్వకుర్తి ఆర్టీసీ డీఎంగా సుభాషిణి

కల్వకుర్తి : కల్వకుర్తి ఆర్టీసీ డిపో మేనేజర్ గా పనిచేసిన శ్రీకాంత్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సుభాషిణి డిపో మేనేజర్ గా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాంత్ హుజూరాబాద్ డిపోకు బదిలీ చేశారు. షాద్ నగర్ డిపో మేనేజర్ గా పనిచేసిన సుభాషిణి కల్వకుర్తికి బదిలీపై వచ్చారు. దాదాపు రెండు సంవత్సరాల పాటు కల్వకుర్తి మేనేజర్ గా పనిచేసే డిపోను దాదాపు రెండు కోట్ల రూపాయల మేర లాభాల బాటలోకి తీసుకువచ్చారు. ఆయనకు బుధవారం ఆర్టీసీ కార్మికులు ఉద్యోగులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా డిపో అభివృద్ధికి ఆయన చేసిన సేవలను పలువురు నాయకులు కొనియాడారు. కార్మికులకు కలిసి మెలిసి ఉండి డిపోను లాభాల బాటలోకి తీసుకువచ్చారని ఆర్టీసీ ఎండి సజ్జనార్ చేతుల మీదుగా అవార్డు సైతం అందుకున్నారని కార్మికులు తెలిపారు.

పేదల అభివృద్ధే ధ్యేయం

వంగూరు : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని పలు గ్రామాలలో పోతారెడ్డిపల్లి చౌదర్పల్లి సర్వారెడ్డిపల్లి గ్రామాలను సందర్శించిన మండల జడ్పీటీసీ కెవి ఎన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభయహస్తం ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. పేదల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎవరు కూడా అర్హులు వదులుకోకుండా ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు హరీష్ రెడ్డి, వేమారెడ్డి,జనార్దన్,వెంకట్ రెడ్డి శ్రీనివాసులు,గోపాల్ రెడ్డి,భగవంతు,శ్రీను, బాలస్వామి పాల్గొన్నారు.

దళిత జర్నలిస్టులకే..

మీడియా అకాడమీ చైర్మన్ ఇవ్వాలి

– దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కాశ పోగు జాన్

కందనూలు : తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ పదవికి దళిత జర్నలిస్టులకు అవకాశం ఇవ్వాలని దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బుధవారం దళిత జర్నలిస్టు జిల్లా అధ్యక్షులు సంఘం కురుమూర్తి అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాశపోగు జాన్ మాట్లాడుతూ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ పదవితో పాటు ప్రతి జిల్లాలో జర్నలిస్టు అక్రిడేషన్ కమిటీలలో దళిత జర్నలిస్టు ఫోరం కమిటీ నుంచి ఒక్కరికి అవకాశం కల్పించాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా దళిత జర్నలిస్టు అధ్యక్షులు సంఘం కురుమూర్తి, మాజీ అధ్యక్షులు పంగిని చెరువు వెంకటేష్, రాష్ట్ర కార్యదర్శి పెద్ది స్వామి పాల్గొన్నారు.

ప్రగతిపై నివేదికను సమర్పించాలి : కలెక్టర్



నారాయణపేట టౌన్ : జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు గత ఏప్రిల్ 1వ తేదీ2023 నుంచి డిసెంబర్ 31వ తేదీ వరకు సాధించిన ప్రగతి, చేరుకున్న లక్ష్యాల పై ఒక పేజీ నివేదికను తయారు చేసి ఇవ్వాలని నారాయణ పేట కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖల అచీవ్ మెంట్ తప్పని సరిగా పొందు పరచి నాలుగు, ఐదు లైన్లలో క్లుప్తంగా నివేదికను ఈ నెల 5వ తేదీ సాయంత్రం లోపు అందజేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా సమగ్ర అభివృద్ధి పై ఒక డాక్యుమెంటు తయారు చేసేందుకు అన్ని శాఖల ప్రాతినిధ్యం తప్పనిసరి అవసరమని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలే ఆశయాలను నేరవేరుద్దాం

– జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీధర్, సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు వార్డెన్ చెన్నయ్య

కందనూలు : విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో మహిళా హక్కుల ఉద్యమ కెరటం, మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే గారి జన్మ దిన నిర్వహణ: తేదీ 3.1.24 రోజు స్థానిక ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాధాకృష్ణ భవన్లో మహిళా హక్కులే మానవ హక్కులు అని తొలిసారిగా నినదించిన సావిత్రి బాయ్ పూలే జయంతి కార్యక్రమాన్ని వారి చిత్రపటానికి పూలమాలతో అలంకరించి నివాళు లర్పించడం జరిగినది. సావిత్రిబాయి పూలే ప్రముఖ సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే భార్యగా, మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా మాత్రమే సమాజానికి పరిచయం, జరిగినదని జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీధర్, సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు వార్డెన్ చెన్నయ్య వక్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వెంకట్ సెట్టి, పాండురంగయ్య, శ్రీనివాసులు, సాయి రెడ్డి, బొడ్డు భాస్కర్, జగన్మోహనరావు,వెంకటేశ్వరరావు విష్ణుమూర్తి, పాపి రెడ్డి తదితర విశ్రాంత ఉద్యోగులు పాల్గొని నివాళు లర్పించారు. నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో సావిత్రీ బాయి పూలే 193వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. 193వ జయంతి కార్యక్రమం సందర్భంగా మాతా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సావిత్రి బాయి పూలే గారిని స్మరిస్తూ... సావిత్రి బాయి పూలే గారి ఆశయాలను బీఎస్పీ పార్టీ నెరవేరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ అసెంబ్లీ కమిటీ ప్రధాన





కానీ వారు భారత సమాజంలో వేల ఏళ్లుగా పాతుకుపోయిన కుల వివక్ష, సతీసహగమనం, బాల్య వివాహాలు, మూఢన మ్మకాలు వంటి అనేక అమానవీయ పద్ధతులను రూపుమాపడంకోసం చదువు, సంపద హక్కులు కావాలని పోరాడిన గొప్ప మహిళా శిరోమణి, చదువు ఒక్కటే మనిషిని సమాజంలో గౌరవప్రదంగా జీవించేలా చేస్తుందని చాటి చెప్పి తన పూర్తి జీవితాన్ని ఆర్పి పోసిన సంఘసంస్కర్త, త్యాగశీలి సమాజాన్ని అమితంగా ప్రేమించిన ప్రేమ స్వరూపిణి, వారు 3 జనవరి 1831 న మహారాష్ట్ర లోని సతారా జిల్లా నాయగావ్ లో కండోజీ నేవసే పటేల్ లక్ష్మి బాయ్ దంపతులకు జన్మించారు,కేవలం 9వ ఏట ప్రముఖ సంఘ సంస్కర్త జ్యోతి రావు పూలే ను వివాహమాడి అంట్లో తొలి సారిగా ... చదువుకున్నారు. జ్యోతిరావు ప్రోత్సాహంతో చదువుకొని అహ్మద్ నగర్ లో ఉపాధ్యాయ శిక్షణ పొంది 17 సంవత్సరాల వయసులోనే దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు గా మారి తామే స్వంతంగా నెలకొల్పిన పాఠశాలలో బాలికలకు విద్య నేర్పించారు ... 4 సంవత్సరాల్లో 20 పాఠశాలలు స్థాపించి ఉచిత విద్య,ఉచిత మధ్యాహ్న భోజనం అందజేస్తూ కొద్ది కాలం లోనే 52 వేల పాఠశాలలు ... సమాజంలోని ఆనాటి సామాజిక పరిస్థితుల రీత్యా అనేక ఇబ్బందులు ఎదురు కుంటు మహోన్నతమైన మహిళల విద్యా ఉద్యమాన్ని సాగించారు. ... సావిత్రీబాయి పూలే మానవ హక్కులు అనే నినాదం తో మహిళలను చైతన్య పరుస్తూ మహిళా సేవా మండల్ స్థాపించి,సత్యశోధక సమాజం



ద్వారా బాల్యవివాహాల కు,మద్యపానానికి, మూఢన మ్మకాలకు,సతీసహగమనం కు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని నడిపి సామాజిక కార్యకర్తగా రచయితగా మహిళా హక్కుల ఉద్యమకారిణిగా గొప్ప మానవతావాదిగా మహోన్నత సేవలందించిన స్త్రీ మూర్తి,అంతేకాక ఆమె కాలంలో సంభవించిన దుర్భిక్ష పరిస్థితిని,ప్లేగ్ వంటి మహమ్మారిని ఎదుర్కొనే సమయం లో ప్రజలకు తోడ్పడి 10 మార్చ్ 1897 న ప్లేగ్ వ్యాధి సోకి మరణించడం

కార్యదర్శి కళ్యాణ్, నాయకులు మడుపు నగేష్(నల్లవెల్లి గ్రామ డిప్యూటీ సర్పంచ్), రాములు, నాగరాజు, బాలరాజు, శివ వర్మ, శివ, శేఖర్, మధు, రాజు, అంజి, శేషు, లక్ష్మణ్, ... జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ రాజు లు పాల్గొన్నారు.

ఆదర్శనీయురాలు సావిత్రీ బాయిపూలే

నర్వ: మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి మహిళ ఉపాధ్యాయురాలు సమాజానికి గొప్ప ఆదర్శనీయురాలు సావిత్రి బాయి పూలే అని పూలే విగ్రహ వ్యవస్థాపక కమిటీ సభ్యులు మల్లన్ కోటి శంకర్ అన్నారు.బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని రాయికోడు గ్రామంలో మాత్ర సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే జ్యోతిరావు పూలే గ్రహాలకు పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గ్రామ ఉపాధ్యాయులు మల్లేష్,ఉస్మాన్ లు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే జీవితం సమాజానికి ఆదర్శమన్నారు. భారతీయ సమాజంలో వేల ఏళ్లుగా పాతుకుపోయిన కుల వివక్ష,అంటరానితనం,సతీసహగమనం,బాల్యవివాహాలు,మూఢ నమ్మకాలు వంటి సామాజిక అసమానతలను రూపుమాపడానికి సావిత్రిబాయి పూలే ఎంతో కృషి చేశారన్నారు.మను ధర్మమే శాసనమై వర్ధిల్లుతున్న కాలంలో బాలికల కోసం ప్రత్యేకంగా ఉచిత పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన మహోన్నతురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. ... చదువు ... మూఢ నమ్మకాలను అంతమొందించేలా ... పాఠశాలలు నెలకొల్పి, ... ఉచిత విద్యను అందించి వేలాదిమంది జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత సావిత్రిబాయి పూలేకు దక్కుతుందన్నారు. ఆ మాతృమూర్తి ఆశయాల కొనసాగింపు సమసమాజ స్థాపనకు అందరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పూలే కమిటీ సభ్యులు పి.రవికుమార్,యం. గోపాల్, జి.అంజి,ఇ.శ్రీనివాసులు, యు. రవికుమార్ సర్పంచ్ శ్రీనివాసులు, ఉప సర్పంచ్ తాయప్ప గౌడు, గ్రామస్తులు అంజనేయులు గౌడ్,నర్సింహ్మారెడ్డి, అబ్దుల్ జబ్బార్, కె.ఎస్.స్వామి,నారాయణ రెడ్డి,కె.రాజు,మన్సూర్ పాషా, రసూల్, షఫియోద్దీన్,మైనోద్దీన్, బి.రవికుమార్, సర్వ శేఖర్, ఖీమేష్, నర్సన్ గౌడ్, ఏఎస్,గ్రామ ఉపాధ్యాయులు రఘువర్ధ తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే 193 వ జయంతి ని నర్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా

నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు ఎం మల్లేష్ మాట్లాడుతూ కుల వివక్ష, అంటరానితనం, సతీసహగమనం,బాల్యవివాహాలు,మూఢ నమ్మకాల వంటి దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడి మహిళా విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేసి, మహోన్నతురాలుగా కీర్తి పొందిన సావిత్రీబాయి జీవితం మనందరికీ ఆదర్శం అన్నారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా బాలికల కోసం పాఠశాలలు నెలకొల్పి వారి జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు.ఎన్ని అవహేళనలు చేసినా,అవరోధాలు సృష్టించినా పట్టు విడవకుండా భర్త జ్యోతిరావు పూలే సహకారంతో సామాజిక అసమానతలు తొలగింపునకు, మూఢనమ్మకాలు నిర్మూలనకు కృషి చేశారన్నారు. విద్యార్థులంతా ఆ మాతృమూర్తి ఆశయాలు కొనసాగిస్తూ



జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులు నాగలక్ష్మిస్వప్న లను ప్రధానోపాధ్యాయులు మల్లేష్ ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం తో కలిసి శాలువాలతో సన్మానించటం జరిగింది.అనంతరం విద్యార్థులకు స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేష్,కురుమూర్తివిద్యార్థులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : మండలం ముక్కిడిగుండం గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశానుసారం ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, ఎండీవో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అభయ హస్తం గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరూ మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శారద లోకేష్ మాజీ ఎంపిటిసి బోడమ్మ లోక్యానాయక్, నాగ మల్లయ్య, గోవింద నాయక్ నాగయ్య కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి

తిమ్మాజీపేట : సావిత్రి బాయి పూలే ఆశయాలను సాధించడానికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని జిల్లా విద్యాధికారి గోవిందరాజులు పిలుపునిచ్చారు. సావిత్రి బాయి పూలే 193వ జయంతి వేడుకలను బుధవారం మండల విద్యాశాఖ అధికారి కె శ్రీనివాసులు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి గోవిందరాజులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు హాజరై మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే గారి ఆశయాలను సాధించడానికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. తమ తమ రంగాలలో విశేష అభివృద్ధి సాధించాలని అలాగే

విద్యార్థినిలందరూ సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం ఎంఈఓ శ్రీనివాసులు మాట్లాడుతూ సావిత్రిబాయి జీవితం అందరికీ ఆదర్శప్రాయమని వారు చూపించిన బాట ఎందరికో స్ఫూర్తిదాయకమని వారి కృషివలనే ఈనాడు మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనిస్తున్నారని అన్నారు. అంతకుముందు మండల కేంద్రంలో ఉన్న ప్రధాన రహదారి ప్రక్కన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఉపాధ్యాయ విధి నిర్వహణలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన కొందరు మహిళా ఉపాధ్యాయినిలను డీఈవో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి గ్రామ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్ ఎంపిటిసి లీలావతి ఎంపిడిఓ కరుణశ్రీ మండల నోడల్ అధికారి సత్యనారాయణ శెట్టి ఆయా కాంప్లెక్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తిరుపతి రెడ్డి నర్సింహారెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కల్వకుర్తి : చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 193 వ జయంతి వేడుకలు కల్వకుర్తి పట్టణంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సావిత్రిబాయి పూలే చిత్రపటానికి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, బీసీ సబ్ ప్లాన్ సాధన తాలూకా అధ్యక్షులు రాజేందర్ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుల తల్లి సావిత్రిబాయి పూలే మహిళల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని అన్నారు. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్, ఎజాస్ పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలే జయంతి

నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి గారి ఆదేశాల మేరకు సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే స్వగృహంలో సామాజిక విప్లవకారిణి, కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, కులం, అస్పృశ్యతల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేసిన నవ, మనదేశపు తొలి ఉపాధ్యాయినిగా చరిత్రలో చిరస్మరణీయ స్థానం సంపాదించుకున్న మహోన్నత మహిళ, రచయిత చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని భారతదేశ మహిళ ఉపాధ్యాయుల దినోత్సవం గా జరుపుకుంటున్నాం1997 భారత ప్రభుత్వం సావిత్రిబాయి జ్ఞాపకార్థం తపాలాబిళ్లను విడుదల చేసింది పూనే విశ్వవిద్యాలయానికి సావిత్రిబాయి పూలే పేరు పెట్టారు. పెట్టారని కౌన్సిలర్లు కొనియాడారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కావలి శ్రీనివాసులు, తీగల సునేంద్ర, ఎండి నిజాం, జక్క రాజ్ కుమార్ రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు తైలి శ్రీనివాసులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

దళిత జర్నలిస్టులకే.. మీడియా అకాడమీ చైర్మన్ ఇవ్వాలి



– దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కాశ పోగు జాన్

కందనూలు : తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ పదవికి దళిత జర్నలిస్టులకు అవకాశం ఇవ్వాలని దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బుధవారం దళిత జర్నలిస్టు జిల్లా అధ్యక్షులు సంఘం కురుమూర్తి అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాశపోగు జాన్ మాట్లాడుతూ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ పదవితో పాటు ప్రతి జిల్లాలో జర్నలిస్టు అక్రిడేషన్ కమిటీలలో దళిత జర్నలిస్టు ఫోరం కమిటీ నుంచి ఒక్కరికి అవకాశం కల్పించాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా దళిత జర్నలిస్టు అధ్యక్షులు సంఘం కురుమూర్తి, మాజీ అధ్యక్షులు పంగిని చెరువు వెంకటేష్, రాష్ట్ర కార్యదర్శి పెద్ది స్వామి పాల్గొన్నారు.

ఆధార్ సంబంధం లేకుండా చెల్లింపులు జరపాలి

– సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్

వనపర్తి : గ్రామీణ ఉపాధి హామీకి ఆధార్‌ను తప్పనిసరి చేయడమంటే చట్టంపైనే దాడి చేయడమని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కమిటీ విమర్శిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.డి.జబ్బార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిమాండ్ ప్రాతిపదికన గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ కల్పించే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) పట్ల మోదీ ప్రభుత్వం ఇటీవల తీసుకున్న చర్యలను తీవ్రంగా విమర్శిస్తున్నట్లు తెలిపారు. ఈ చర్య కోట్లాదిమంది కార్మికుల హక్కును లాగేసుకోవడమేనని పేర్కొన్నారు. పైగా ఆధార్ కార్డు ప్రాతిపదికన చెల్లింపు వ్యవస్థ (ఏబీపీఎస్)కు గడువు కూడా డిసెంబరు 31తో ముగిసిందని, ఈ చట్టం కింద ప్రతి గ్రామీణ కార్మికునికి జాబ్ కార్డు హక్కు ఉంటుందని, జాబ్ కార్డు కలిగిన ప్రతి వ్యక్తికి ఏడాదిలో కనీసం వంద రోజులు పని కల్పించాల్సి ఉంటుందన్నారు. జాబ్ కార్డు కలిగిన వారిలో అర్హులైనవారు, అర్హులుకాని వారు అంటూ కేంద్ర ప్రభుత్వం విభజించడానికి పూనుకోవడమే ఈ చట్టాన్ని తొలగిం ఉల్లంఘించినట్లయిందని మండిపడ్డారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం, నమోదైన 25.25 కోట్ల మంది కార్మికుల్లో కేవలం 14.35కోట్ల మంది మాత్రమే అర్హులని, ఎందుకంటే గత మూడేళ్లలో వారు కనీసం ఒక పని రోజు అయినా చేసినందున వారికి అర్హత ఉందని, కానీ, జాబ్ కార్డు కలిగిన మహిళ గతంలో పనిచేయక పోయినా ఇప్పుడు పనిచేయాలని నిర్ణయించుకున్నట్లైతే, ఆమె పనిచేయలేని ఆవేదన వ్యక్తం చేశారు. ఎందుకంటే ఆమెను అనర్హురాలని ఎంఎన్ఆర్ఈజీఏ సైట్ ప్రకటించేసినందున ఆమె జాబ్ పనిచేయలేదని, మరో మాటలో చెప్పాలంటే,10కోట్ల మందికి పైగా కార్మికులను అనర్హులుగా ప్రకటించారని వెల్లడించారు. చట్టం ప్రకారం వారికి జాబ్ కార్డు వుండేందుకు హక్కు ఉందని, అయినా ఏబీపీఎస్ కారణంగా ఏ కార్మికులనైతే అర్హులుగా ... ఎంఎన్ఆర్ఈజీఎస్ సైట్లో పనిచేసే హక్కు నిరాకరించబడిందని, అర్హులుగా ప్రకటించిన 14.35కోట్ల మంది జాబ్ కార్డుదారుల్లోనూ దాదాపు 12.7శాతం మంది అంటే దాదాపు 1.8కోట్ల మందికి ఏబీపీఎస్ లేదని, అందువల్ల వారు ఎంఎన్ఆర్ఈజీఏలో పనిచేయడానికి అర్హులు కాకుండా పోతున్నారని అన్నారు. గతంలో ప్రభుత్వం ఆన్‌లైన్ హాజరు వ్యవస్థ విధించిందని, అయితే గ్రామీణ భారతంలో అనేక ప్రాంతాల్లో ఇంటర్‌నెట్ వ్యవస్థ సరిగా లేకపోవడంతో వారి ప్రతి కార్మికుల హాజరు ... ఆన్‌లైన్ నమోదు లేకపోతే వారికి వేతనాలు చెల్లింపును నిరాకరిస్తూ వచ్చారని, ఇదంతా చట్టంపై నిర్ధయంగా దాడి చేయడమేనని విమర్శించారు. వంద రోజుల వరకు పరిమితి విధించడం వంటి నిబంధనలతో సంబంధం లేకుండా గ్రామీణ పేదలకు ఎంఎన్ఆర్ఈజీఏ ఒక వరంగా మారిందని గుర్తుచేశారు. ముఖ్యంగా నిరుద్యోగం వల్ల తీవ్ర ఇబ్బందుల్లో వున్న గ్రామీణ ప్రజానీకానికి ఇది ... ఆ అవకాశాలను చిదిమివేయడానికి సాంకేతికతను ఉపయోగిస్తోందని విమర్శించారు. ఈ పరిస్థితుల్లో, ఎంఎన్ఆర్ఈజీఏ హామీ కల్పించిన కార్మికుల హక్కులపై ఇది అక్రమంగా దాడి చేయడమేనంటూ తీవ్రంగా ఖండించారు. ఆధార్ ప్రాతిపదిక చెల్లింపు వ్యవస్థకు తప్పనిసరిగా ముగింపు పెట్టాల్సిన అవసరం ఉందని, ... సిపిఎం పార్టీ



జిల్లా కమిటీ డిమాండ్ చేసిందని తెలిపారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



- జెడ్పీ చైర్ పర్సన్ , కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇన్‌చార్జీ సరిత

గట్టు : మండలంలోని మాచర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ , కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత ఆకస్మిక తనిఖీ చేశారు . అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతిరోజు మెను ప్రకారంగా భోజనం అందించాలని అన్నారు. ఆమె వెంబడి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాచర్ల మాజీ సర్పంచ్ వరలక్ష్మి వెంకటస్వామి గౌడ్,జమ్మిచేడు ఆనంద్, మాచర్ల లక్ష్మణ్,బల్గేర బజారన్న, ఆనంద్ గౌడ్, బుడకల ప్రకాష్, జమ్మిచేడు రాము, అక్షర ఆనంద్ తదితరులు ఉన్నారు.

పేదప్రజల ఆరోగ్యమే పరమావది : అదనపు కలెక్టర్



ఊట్కూర్ : పేద ప్రజల ఆరోగ్యమే పరమావధిగా భావించి వైద్య సిబ్బంది విధులు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. బుధవారం ఊట్కూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అయినా ఆకస్మికంగా తనీకి చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది వివరాలు హాజరు రిజిస్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యం అందుతుందా లేదా రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. వైద్యులు సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యశాఖ డిఎంహెచ్ఓ సౌభాగ్య లక్ష్మి ఆసుపత్రి వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

ఎన్నికల సామాగ్రీ ధరల పట్టిక విడుదల

- అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్

జోగులాంబ గద్వాల : జిల్లాలోని వివిధ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లోకసభ సాధారణ ఎన్నికల ప్రచార సామాగ్రి ధరల పట్టిక తుది జాబితానువిడుదల చేయడం జరిగిందని కిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు తెలిపారు. బుధవారం జిల్లాలోని ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో రాబోయే లోకసభ సాధారణ ఎన్నికలు- 2024 కోసం రాజకీయ ప్రతినిధులతో అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు సమావేశం అయ్యారు. లోకసభ ఎన్నికల ప్రచార సామాగ్రి రేట్ల తుది జాబితాను రాజకీయ ప్రతినిధులకు వివరించారు. ఎన్నికల్లో నిలబడే రాజకీయ పార్టీల అభ్యర్థులు పాటించాల్సిన ఎన్నికల నియమావళిని చదివి వినినిపించారు. అనంతరం కొత్త ఓటర్ లిస్టు జాబితాను షెడ్యూల్ ప్రకారం అప్ డేట్ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.అన్ని మండలాల్లో తప్పులున్న ఓటర్ల తొలగింపు, కొత్త ఓటర్ల మార్పులు, చేర్పులు బీఎల్ఓలు, ఈఆర్ఓలు చేస్తున్నారని తెలిపారు. జనవరి 6న లోకసభ ఎన్నికల ఓటర్ల సవరణ జాబితా విడుదల అవుతుందని అన్నారు. జనవరి 22 వరకు సవరణ జాబితాపై వచ్చిన ఫిర్యాదులు, సమస్యలను స్వీకరిస్తామని అన్నారు. ఫిబ్రవరి 8న తుది జాబితా విడుదల అవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సీ సెక్షన్ అధికారి నరేష్, వివిధ రాజకీయ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : సీఈవో

ఉండవల్లి : కొత్త ప్రభుత్వంలో అర్హత ఉన్న వారందరికీ ఆరు గ్యారెంటీలపై అర్హత ఉన్న వారందరు నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని దరఖాస్తు చేసుకోవాలని జోగులాంబ గద్వాల జిల్లా ముఖ్య కార్యనిర్వాధికారి కాంతమ్మ అన్నారు. బుధవారం మండలంలోని కలుగోట్ల గ్రామ పంచాయతీలో ప్రజా పాలన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం ద్వారా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి అంజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది , దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం ధర్నా



జోగులాంబ గద్వాల : ఇంకా వేసవి కాలమే రాలేదు .. కానీ ఇప్పుడే తాగుదామంటే చుక్క నీరు రావట్లేదు ఎక్కడో కాదు, జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణం ఏడో వార్డు నందు ఉన్న పిల్లిగుండ్ల కాలనీలో....... త్రాగడానికి మంచినీళ్లు వదలాలని కాలనీ ప్రజల తో కలిసి ఏడో వార్డు కౌన్సిలర్ విష్ణుప్రియ దవులు గద్వాల మున్సిపాలిటీ ముందు నిరసన .. పిల్లిగుండ్ల కాలనీ ఏర్పడి దాదాపు 15 సంవత్సరాలు కావస్తుంది, ప్రస్తుతం కాలనీలో పక్కా ఇల్లు నిర్మించుకొని ప్రజలు నివసిస్తున్నారు. దాదాపు 500 ఇళ్లలో కూలీ.. నాలి...చేసుకుని బ్రతుకు బండి సాగిస్తున్నారు .ఈ కాలనీని ప్రజాప్రతినిధులు కానీ జిల్లా అధికారులు కానీ , పట్టించుకోవడం లేదు. అసలు గద్వాల పట్టణం ఏడో వార్డులో పిల్లిగుండ్ల కాలనీ ఉందా అని కూడా వాళ్ళకి తెలుసునో లేక తెలియదో కానీ మా కాలనీలో ప్రజలకు కావలసిన కనీస అవసరాలను కూడా తీర్చలేక పోతున్నారు. గత ప్రభుత్వం ద్వారా మంచినీళ్ల ట్యాంకు నిర్మాణం జరిగింది .మిషన్ భగీరథ నీటి కులాయి కనెక్షన్ నిర్మాణం జరిగిన ప్రతి ఇంటికి ఇచ్చారు. ట్యాంకు ద్వారా నీళ్ల ట్రయల్ కూడా జరిగింది. కానీ శాశ్వతంగా నీరు రావడానికి చర్యలు తీసుకోలేదు. మిషన్ భగీరథ పైపు లింకు ద్వారా ప్రతిరోజు త్రాగడానికి మంచినీరు వదిలేవారు ,కాలనీ ప్రజలు ఉదయాన్నే మంచినీటిని పట్టుకుని వచ్చేవారు. ప్రస్తుతం మిషన్ భగీరథ పైపు లింకు బందు చేశారు, దాదాపు పది రోజులు కావస్తుంది తాగడానికి నీరు రావట్లేదు, పిల్లిగుండ్ల కాలనీలో నీటి సమస్యతో చాలామంది ఇబ్బందులకు గురవుతున్నారు. మా పిల్లిగుండ్ల కాలనీ ప్రజలపై రాజకీయరంగు వేయకుండా, మాకు త్రాగడానికి మంచినీరు వచ్చేటట్లు చేయాలని ,ఈ కాలనీలో నివసిస్తున్న ప్రజలు రెక్కాడితే ...గాని డొక్కాడని వారు చాలామంది కూలీ ...నాలి ...చేసు కుంటూ ఉదయాన్నే ఎవరి పనులకు వారు వెళుతూ ఉంటారు. కాబట్టి పిల్లిగుండ్ల కాలనీ ప్రజలపై దయవుంచి మంచినీరు మిషన్ భగీరథ ద్వారా నల్ల నీరు వచ్చేటట్లు ఏర్పాటు చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ అధికారులను నిలదీశారు. మున్సిపాలిటీ ఏయి నితీష్ కుమార్ మాట్లాడుతూ తక్షణమే రేపటి నుంచి మంచి నీళ్లు వదులుతామని పిల్లిగుండ్ల వాసులకు కౌన్సిలర్ దవులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవదర్పల్లి మధు, ఈడిగ సుదర్శన్ గౌడ్, తెలుగు సాయిబాబా, కుమ్మరి అంజి, పవన్ గౌడ్, నీలి శ్రీనివాసులు ,పల్వారి ఆంజనేయులు, కాజా, మహబూబ్, దరిశెల్లి ,చిన్న, యూత్ లీడర్ ఎం నరసింహ, బి కృష్ణ, అనిల్, కురువ జయమ్మ, బోయ సుజాత తదితరులు పాల్గొన్నారు.

6నుంచి వాలీబాల్ టోర్నీ

గట్టు : మండలంలోని మాచర్ల గ్రామంలో లక్ష్మీ చెన్నకేశవ ఉత్సవాల సందర్భంగా ఈ నెల 6వ తేదీ నుంచి రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంటు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సందీప్ అంజి నరేష్ బుధవారం ఒక ప్రకటన తెలిపారు. టోర్నమెంట్లో పాల్గొనే వారు ఈ నెంబర్లకు 7997096264 9440388420 కాల్ చేసి వాళ్ళ టీంను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. దీనికి మొదటి బహుమతి నలభై వేల రూపాయలు దాత గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి , రెండవ బహుమతి రూ. 20వేల రూపాయలు మహబూబ్‌నగర్ వాలీబాల్ అసోసియేషన్ శాంత కుమార్ , మూడో బహుమతి రూ.15000 రూపాయలు మాచర్ల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజు గౌడ్ , నాలుగో బహుమతి గట్టు మండల మైనార్టీ అధ్యక్షుడు ఎండీ అలీ రూ.6000 ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు

ఎమ్మెల్యేకి నూతన సంవత్సర శుభాకాంక్షలు



గట్టు : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ నాయకులు నరేందర్ రెడ్డి హృదయపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించిఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బంబు రామన్ గౌడు , ఎంపీపీ విజయ్, వైస్ చైర్మన్ బాబర్, రెడ్డి సంఘం ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

‘విజ్ఞాన వెలుగు ’ సావిత్రీబాయి పూలే

- అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి నర్మద



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఐద్వా ఆధ్వర్యంలో బుధవారం చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలు , గద్వాల సీఐటీయూ ఆఫీస్ లో ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఏ, "నర్మద మాట్లాడుతూ అసమానతల సమాజంపై ధిక్కర స్వరమై అట్టడుగు వర్గాల్ల జీవితాల్లో విజ్ఞానాన్నింపడానికి సర్వస్వం త్యాగం చేసిన దంపతులు జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే వారి అశేష కృషి వల్లే నేడు ఈ సమాజంలో ప్రతి ఒక్కరు అక్షరాలు నేర్చుకోగలుగుతున్నారు భర్త అడుగుజాడల్లో నడిచి సంఘంలో జరుగుతున్న అనేక అణిచివేతలను ఎదిరించిన దీశాలి సావిత్రిబాయి ఈమె మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని నయగా అనే గ్రామంలో 1831 జనవరి 3న రైతు కుటుంబంలో జన్మించింది ఈమె 1840లో జ్యోతిరావు పూలే ను వివాహమాడింది ఈమె హమ్మద్ నగర్ లో ఉపాధ్యాయ శిక్షణ పొంది 18 48లో భర్తతో కలిసి అట్టడుగు కులాల బాలికల కోసం పూణేలో మొదటి పాఠశాలను ప్రారంభించింది ఈ పాఠశాల నడపడం అగ్రవర్ణాలకు నచ్చలేదు పాఠశాలకు వెళ్లే దారిలో ఈమెపై రాళ్ల దాడి భౌతిక దాడులు బురద జల్లడం ఇలాంటి దుర్మార్గ పనులు చేసేవారు వాటన్నిటిని తట్టుకొని అట్టడుగులాలకు విద్యను అందించాలని ముందుకు సాగేది పూలే దంపతులు 52 పాఠశాలలు ప్రారంభించారు ఈమె మానవ హక్కుల గురించి ఇతర సామాజిక సమస్యల గురించి స్త్రీలను చైతన్య పరచడానికి 1852లో మహిళా సేవ మండల్ లో స్థాపించింది ఈ సమస్త జెండర్ సమస్యకు తోడుగా కుల పితృ స్వామ్య వ్యవస్థల అణచివేతకు వ్యతిరేకంగా స్త్రీల సాధికారత కోసం కృషి చేసింది మహిళా అక్కులే మానవ హక్కులని నినదించింది ఈ కార్యక్రమంలో పద్మ,జయమ్మ,నవలి,స్రవంతి,మేఘన,వెంకటమ్మ,మణెమ్మ పాల్గొన్నారు.

పోరాట యోధురాలు సావిత్రీబాయి

సామాజిక పోరాట యోధురాలు సావిత్రిబాయి పూలే అని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయం వద్ద కేవీపీఎస్ ఆధ్వర్యంలో సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రీబాయి పూలే 193 వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ భారతదేశంలోని శూద్ర కులాల మహిళలకు విద్య అందించడం కోసం అహర్నిశలు శ్రమించారని అన్నారు. 1848లో మొట్టమొదటి బాలికల పాఠశాల స్థాపించారని అన్నారు సావిత్రిబాయి పూలే సంఘసంస్కర్త, రచయిత్రి , కవి , బహుముఖ ప్రజ్ఞాశాలి అని అన్నారు . ఆమె 1831 జనవరి 3న మహారాష్ట్ర సాతార జిల్లా నయాగౌ గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించారని అన్నారు. మహారాష్ట్ర లో కరువుసంభవించినప్పుడు ప్రజలను ఆదుకోవాలని పోరాటం చేసి ప్రభుత్వం నుంచి నిధులు వచ్చేలా కృషి చేశారని , పూణే నగరంలో ప్లేగు వ్యాధి వచ్చి అనేకమంది ప్రజలు రోగాల బారిన పడితే ప్లేగు వ్యాధిగ్రస్తులకు దగ్గరుండి సేవ చేశారని, అదే ప్లేగు వ్యాధితో 1897 మార్చి 10న కన్నుమూశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మారెన్న , జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు , సవరణ , గోవిందు , రంగన్న వెంకటేష్, శ్రీను, అంజి తదితరులు పాల్గొన్నారు.

గట్టు : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సీఐటీయూ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. చదువుల తల్లీ సావిత్రీబాయి పూలే 193వ జయంతి వేడుకలు ప్రజా సంఘాలు కేవీపీఎస్, సీఐటీయూ, ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మారెప్ప, సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీనరసింహ, ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి.నర్మద మాట్లాడుతూ అసమానతల సమాజంపై ధిక్కర స్వరమై అట్టడుగు వర్గాల్ల జీవితాల్లో విజ్ఞానాన్నింపడానికి సర్వస్వం త్యాగం చేసిన దంపతులు జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే వారి అశేష కృషి వల్లే నేడు ఈ సమాజంలో ప్రతి ఒక్కరు అక్షరాలు నేర్చుకోగలుగుతున్నారు భర్త అడుగుజాడల్లో నడిచి సంఘంలో జరుగుతున్న అనేక అణిచివేతలను ఎదిరించిన దీశాలి సావిత్రిబాయి ఈమె మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని నయగా అనే గ్రామంలో 1831 జనవరి 3న రైతు కుటుంబంలో జన్మించింది ఈమె 1840లో జ్యోతిరావు పూలే ను వివాహమాడిందని, ఈమె హమ్మద్ నగర్ లో ఉపాధ్యాయ శిక్షణ పొంది 18 48లో భర్తతో కలిసి అట్టడుగు కులాల బాలికల కోసం పూణేలో మొదటి పాఠశాలను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఈ పాఠశాల నడపడం అగ్రవర్ణాలకు నచ్చక.. పాఠశాలకు వెళ్లే దారిలో ఈమెపై రాళ్ల దాడి భౌతిక దాడులు బురద జల్లడం ఇలాంటి దుర్మార్గ పనులు చేసేవారని, వాటన్నిటిని తట్టుకొని అట్టడుగులాలకు విద్యను అందించాలని ముందుకు సాగేది పూలే దంపతులు 52 పాఠశాలలు ప్రారంభించారని తెలిపారు. మానవ హక్కుల గురించి ఇతర సామాజిక సమస్యల గురించి స్త్రీలను చైతన్య పరచడానికి 1852లో మహిళా సేవ మండల్ స్థాపించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మమ్మ, నరసమ్మ, అంజనేయులు, తిమ్మప్ప, వెంకటేష్, చంద్రు, వీరేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..

గట్టు మండలంలోని బల్గేర గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి జయంతిని ఘనంగా నిర్వహించారు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం గట్టు సర్పంచ్ల సంఘ అధ్యక్షుడు హనుమంత నాయుడు మాట్లాడుతూ సమాజంలో మార్పు కోసం, మహిళ విద్య కోసం పోరాటం చేశారు,మహిళలు విద్యతో పాటు అన్ని రంగాల్లో ముందుకు రావాలని అనేక కార్యక్రమాలు చేశారు, భారతదేశంలోనే తొలి ఉపాధ్యాయురాలు. సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో నడవాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ రంగన్న,గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఏసన్న ఉపాధ్యాయులు,మాజీ సర్పంచ్ సామేలు,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బల్గెర ఏసన్న,బెంజిమెన్,అంగన్వాడీ టీచర్లు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉండవల్లి : మహిళా విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే అనే అధికారులు వెల్లడించారు. బుధవారం మండలంలోని తహశ్లీల్దారు అభివృద్ధి కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివా ళులర్పించారు. మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలల్లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. బుధవారం మండలంలోని బాలికల గురుకుల బాలుర గురుకులంలో సావిత్రీబాయి పూలే చిత్ర పటానికి పూలమాలేసి ఘనంగా వేడుకలు చేపట్టారు. విద్యార్థులు అధ్యాపకు బృందం ఆమె చేసిన సేవలు కొనియాడారు. ప్రిన్సిపాల్ దేవరాజు దామోదర్ రెడ్డి అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు. మానవపాడు లో ప్రజా పాలన దరఖాస్తు స్వీకరణ కొనసాగింది. అధికా రులు మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాల యంలో దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహి ంచారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రమణారావు పంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : మక్తల్ పట్టణంలో ఎమ్మెల్యే నివాసంలో నిర్వహించిన భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయులు ప్రముఖ సంఘ సేవకురాలు సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఊట్కూర్‌లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట సావిత్రీబాయి పూలే జయంతి వేడుకల సందర్భంగా సావిత్రీబాయి పూలే చిత్రపటాన్ని పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ ఊట్కూర్ టౌన్ అధ్యక్షులు లింగం కాంగ్రెస్ మండల నాయకులు ఎల్కోటి నారాయణ రెడ్డి జనార్దన్ రెడ్డి కొక్కు శంకర్ జలాల్ రవికుమార్ లక్ష్మీకాంత్ రెడ్డి ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.







ప్రతి దరఖాస్తు స్వీకరించాలి : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజా పాలన కార్యక్రమం లో బాగంగా ప్రజల నుండి వచ్చే ప్రతి దరకాస్తు ను తప్పని సరిగా స్వీకరించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులకు ఆదేశించారు. బుధవారం జిల్లా లో మల్దకల్ మండల పరిధిలోని అమరవాయి గ్రామం లో ఏర్పాటు చేసిన 5వ రోజు ప్రజా పాలన అభయహస్తం గ్యారంటీ ల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా 5వ రోజు ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారంటీ పథకాలలో ఇప్పటి వరకువచ్చిన దరఖాస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. దరకాస్తుల స్వీకరణ కార్యక్రమం వార్డు సభ మొదలైనప్పటి నుండి జనవరి 6 వరకు ఉంటుందని,సీరియల్ నెంబర్ ప్రకారంగా దరఖాస్తు లను స్వీకరించాలన్నారు.వార్డు సభల్లో తమ దరకాస్తులను అందజేయని వారు జనవరి 6 వరకు అందజేయాలని తెలిపారు. ప్రజలకు దరఖాస్తు పూరించే క్రమంలో తగిన సలహాలు ,సూచనలు ఇవ్వాలని అధికారులకు సూచించారు. కౌంటర్లు అన్నింటిని పరిశీలించి దరఖాస్తు స్వీకరణ విధానాన్ని పరిశీలించారు. దరఖాస్తు ఫారానికి దరఖాస్తు దారులు రేషన్ కార్డు, అధార్ కార్డ్ జిరాక్స్ లు జత చేసి అట్టి ఫారాన్ని పూర్తిగా నింపి కేటాయించబడిన కౌంటర్లలో సమర్పించాలని వివరించారు. దరఖాస్తు దారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. రేషన్ కార్డు లేని వారి కోసం ప్రత్యేక కౌంటర్ లను ఏర్పాటు చేసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డు కోసం తెల్లకాగితం పై తమ కుటుంబ సభ్యుల వివరాలు రాసి దరఖాస్తు సమర్పించాలని అన్నారు. ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా రసీదు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో తహసిల్దార్ హరిక్రిష్ణ ,స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి , సంబందిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

పథకాలు అందించడమే లక్ష్యం : ఎమ్మెల్యే

ఊట్కూర్ : అర్హులైన వారందరికీ ఇంటింటా సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు బుధవారం మండల పరిధిలోని అమీన్ పూర్ ఓబ్లా పూర్ గ్రామాలలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభయ హస్తం 6 గ్యారంటీలను అమలు చేసి అర్హులైన వారందరికీ ఇంటింటా సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు ప్రజా పాలన ద్వారా రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల వద్దకే సేవలు అందిస్తుందన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీలను అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కింది అన్నారు బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల వైద్య భీమా అమలు చేశారన్నారు అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రజా పాలన కు సద్వినియోగం చేసుకోవాలన్నారు సంక్షేమాన్ని పేదలకు పంచడమే ప్రజా పాలన లక్ష్యమన్నారు ప్రజా ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతత్వంలో అమలు అవుతాయన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు ఎల్కోటి నారాయణరెడ్డి లింగం రవికుమార్ మల్లేపల్లి అశోక్ జలాల్. ఓబ్లా పూర్ గ్రామ నాయకులు సత్యనారాయణ రెడ్డి వెంకటేష్ అంజప్ప భీమకవి తోపాటు వివిధ గ్రామప్రజలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

గట్టు : మండలం లోని మాచర్ల గ్రామం లో జెడ్పీటీసీ బాసు శ్యామల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారంటీల పథకం దరఖాస్తు ఫారాన్ని లబ్ధిదారులకు అందజేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా పతకాలపై మహాలక్ష్మి, రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,గృహజ్యోతి,చేయూత, పథకాలకు అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు ఫారాలను నింపి సంబంధించిన అధికారులకు అందజేసి దరఖాస్తు రసీదును తీసుకొని జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో గట్టు మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు బాసు హనుమంతు నాయుడు, సర్పంచ్ సిద్ధిరామప్ప, ఎంపీటీసీ అలీ, నాయకులు డాక్టర్ సురేష్, సురేష్,గ్రామ పెద్దలు యువకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



